


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 01 ఆగస్టు 2025 పేజీలు 05

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


### వన మహోత్సవం లక్ష్యాలను

## పూర్తిగా సాధించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** భవిష్యత్తు తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం 2025 కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో గీత కార్మికుల సంక్షేమంలో భాగంగా 400 తాటి మొక్కలు నాటడంతో పాటు గీత కార్మికులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు సహజ సిద్ధమైన, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, ప్రజలు తమ ఇండ్లలో మొక్కలు నాటి పరిరక్షించాలని తెలిపారు. మండలంలోని పొక్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా 200 మొక్కలు నాటారు.



( మిగితా...2లో )

### నూతన రేషన్ కార్డులతో

## పేద ప్రజలకు ఆహార భద్రత

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ముథోల్,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ రేషన్ కార్డుల వల్ల పేద ప్రజలందరికీ ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ముథోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు. తానూర్ మండలానికి గాను 1853 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 2575 రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ సంతోషకరమైన విషయం అని అన్నారు. పేదలకు ప్రతి నెలా బియ్యం అందిస్తున్నందుకు గానూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని అన్నారు.ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, ఇతర అధికారులు, రేషన్ కార్డుల లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.




### సన్న బియ్యం ను లబ్దిదారులు

## సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యంను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని సిర్పూర్-యు మండలం మహాగాం రైతు వేదికలో సిర్పూర్ - యు, లింగాపూర్ మండలాల నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌లతో కలిసి హాజరై లబ్దిదారులకు పత్రాలు అందజేశారు.



( మిగితా...2లో )

### అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి

## రేషన్ కార్డు అందిస్తాం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నూతన, కుటుంబ సభ్యుల చేర్పులతో రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ లతో కలిసి హాజరై లబ్దిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, వివాహం అయినవారు, పిల్లల పేర్లను రేషన్ కార్డులలో నమోదు కొరకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే తహసిల్దార్, సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జైనూర్ మండలానికి 913 నూతన రేషన్ కార్డులు, 1 వేయి 595 మంది సభ్యుల పేర్లు రేషన్ కార్డులలో నమోదు చేసి రేషన్ కార్డులను లబ్దిదారులకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందని, లబ్ధిదారులు సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే




ప్రామాణికంగా నిలుస్తాయని తెలిపారు.అనంతరం జైనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చేయూత పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని సందర్శించారు. తపాల శాఖ ద్వారా పింఛన్ పంపిణీ చేపడుతున్నందున పింఛన్దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వృద్ధాప్య పింఛనుదారులకు నీడ, త్రాగునీటి వసతి కల్పించాలని, ఎక్కువసేపు పింఛనుదారులను త్వరగా పంపిణీ చేసి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అడా బిర్సావ్, సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి సాదక్, రెవెన్యూ సిబ్బంది, డి. పి. ఎం. శేష రా, పంచాయితీ కార్యదర్శి, తపాలా సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులకు షోకాజ్ నోటీస్

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** విద్యారంగాన్ని బలోపేతం చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన ఉద్యోగులకు షోకాజ్ నోటీస్, స్థానచలనం చర్యలు తీసుకోవడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం జిల్లాలోని బోథ్ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంట మనిషి సుకుమాబాయి, కామాటి సావిత్రిబాయి లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు సి.ఆర్.టి. లాల్ సింగ్ కు స్థానచలనం చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ బోథ్ బాలుర వసతి గృహం విద్యార్థులు చేసిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని స్టాక్ రిజిష్టర్లు, విద్యార్థుల హాజరు పట్టిక, కూరగాయలు, వంట సామాగ్రి, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, త్రాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించడం పరిశీలించి, పాఠశాలలో మరుగుదొడ్లు సరిగా లేనందున ఒక్కరోజులో మరమ్మత్తులు చేయాలని ఎ.ఈ. సునీల్ ను ఆదేశించారు. ఫ్యాన్లు సరిగా రాకపోవడంతో సాయంత్రంలోగ మరమ్మత్తు చేయించాలనివ సతి గృహ పర్యవేక్షకుడు నామ్ దేవ్ ను ఆదేశించారు. విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన సి.ఆర్.టి. ను వేరే ప్రాంతానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు



మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించకపోవడంతో కుక్, కామాటీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యాధుల వ్యాప్తిని నివారించడంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వర్షపు నీరు నిలువ లేకుండా తొలగించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సబ్జెక్టుల వారీగా విద్యాబోధన చేయడంతో పాటు ప్రతి రోజు స్టోర్ రూమ్, వంటగది శుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి సబ్జెక్టుల వారీగా విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 01 ఆగస్టు 2025

# వన మహోత్సవం లక్ష్యాలను పూర్తిగా సాధించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి....**



అనంతరం పాఠశాల పరిధిలో కూరగాయల మొక్కలను అభివృద్ధి చేసి తాజా కూరగాయలు పొందేందుకు ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ను ప్రారంభించారు. పాఠశాలలోని వంటశాల, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన, పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెకులలో పలు ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత స్థానాలలో నిలువాలని అన్నారు. గ్రామంలో ఆరోగ్య ఉ ప కేంద్రం ఏర్పాటులో భాగంగా అనువైన ప్రదేశం కొరకు స్థల పరిశీలన చేశారు. పల్లెదవాఖానా ఆయుష్ భారత్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మండలంలోని అంగ్రాజ్పల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని, సమయానుసారంగా చేసుకోవలసిన పరీక్షలు, తీసుకోవలసిన మందులు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, వ్యాక్సినేషన్ కొరకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని తహశిల్దార్ మల్లిఖార్జున్తో కలిసి సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకం పనులను మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణతో కలిసి పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథతో పాటు అమృత్ 2.0 ద్వారా ప్రజలందరికీ నిరంతరం త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంను

## లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తుందని, ఈ క్రమంలో రేషన్ కార్డుదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజా పాలనా కార్యక్రమంలో నూతన రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సిర్పూర్ – యు మండలానికి 241 నూతన రేషన్ కార్డులు, లింగాపూర్ మండలానికి 304 నూతన రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల చేరికతో 25 రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హత కలిగి ఇంకా రేషన్ కార్డులు రానివారు, కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డులను చేర్చేందుకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే సంబంధిత తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది విచారణ జరిపి అర్హులైన వారికి కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకు ముందు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అవుట్ పేషంట్ల రిజిస్టర్, ఔషధ నిల్వల గది, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి చికిత్స కోసం వచ్చిన విద్యార్థినుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్య చికిత్సలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రహ్లాద్, సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి సాదిక్, రెవెన్యూ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో

# వైద్యానికి ఆర్థిక సహాయం

**బెల్లంపల్లి, జూలై 31, సూర్య మేజర్ న్యూస్:**

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన మేడి వినయ్ అనే యువకుడి కుటుంబ సభ్యులకు 24 వేల రూపాయల చెక్ ని జనహిత సేవా సమితి ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు



ఆడెపు సతీష్ మాట్లాడుతూ బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన మేడి వినయ్, వయస్సు 21 సంవత్సరాల యువకునికి ఈనెల 27వ తేదీన ఆదివారం రాత్రి బెల్లంపల్లి సాయి బాబా గుడి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ మరియు బైక్ ఢీకొని తీవ్ర గాయలై ప్రాణాపాయ స్థితిలో మంచిర్యాల లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు వారి తండ్రి మేడి శ్రీనివాస్ కూలి పని చేస్తు వినయ్ వంట పని క్యాటరింగ్ చేస్తు జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి వైద్య ఖర్చులు ఆర్థిక భారం కావడంతో జనహిత సేవా సమితి ద్వారా దాతల నుండి విరాళాలు సేకరించి సమకూరిన మొత్తం 24వేల రూపాయల విలువైన చెక్ ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి పెద్ద మనసుతో సహకారం అందించిన దాతలు ప్రతి ఒక్కరికి పేరు పేరున జనహిత సేవా సమితి తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు కొట్టే రమేష్, గౌరవ సలహాదారులు పూదరి నగేష్ గౌడ్, సహాయ కార్యదర్శులు గుమ్ముల చందు, ఆడే సురేందర్ కార్యవర్గ సభ్యులు గాజుల కైలాష్, మోటపలుకుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రిలే దీక్షకు మున్నూరు కాపు సంఘం మద్దతు

**జన్నారం, జూలై 31, సూర్య మేజర్ న్యూస్ :** కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో అటవీ అధికారులు విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే దీక్ష చేపట్టిన శ్రీరాముల భూమాచారి, అజ్మీర బద్రీ నాయక్ లకు మద్దతుగా మున్నూరు కాపు సంఘం నాయకులు దీక్షలో కూర్చున్నారు. వీరితోపాటు రిటైర్డ్ ఉద్యోగులు సైతం మద్దతు పలికారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మండలాధ్యక్షులు కాషెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ టైగర్ జోన్ ఆంక్షలతో మండల ప్రజలు రకరకాల ఇబ్బందులకు గురవుతున్నారని, విధించిన అంశాలను వెంటనే ఎత్తివేసి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. మద్దతు పలికిన వారిలో కొంతం శంకరయ్య, గోపి సత్యనారాయణ, అప్పాల జలపతి, లెక్కల మల్లయ్య, కస్తూరి భూమన్న, పులి శెట్టి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ

**బేల, జులై 31, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని పలు పాఠశాలలను గురువారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిర్సన్న ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలపై ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్ధ్యాలను పరిశీలించారు. అనంతరం బేల ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల కొనసాగుతున్న ఏఐ తరగతులను పరిశీలించి కార్యక్రమ నిర్వాణపై అర తీశారు.. అనంతరం ఉర్దూ పాఠశాల సందర్శించి సమస్యలపై అరా తీశారు. ఉపాధ్యాయుల కొరత ఉందని పోషకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన డిఇఓ పాఠశాల నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# నేరాల నిర్మూలనే లక్ష్యంగా

## గ్రామస్తులకు అవగాహన కల్పించిన - సి ఐ

**చింతలమానేపల్లి, జూలై 31, సూర్య మేజర్ న్యూస్**

కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటేల్ ఆదేశానుసారం కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజన్ పర్యవేక్షణలో కౌటాల సి ఐ సంతోష్



కుమార్ ఆధ్వర్యంలో చింతలమానెపల్లి మండలం లంబాడిహేటి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా గురువారం గ్రామంలో తనిఖీలు నిర్వహించి 27 వాహనాలను సరైన పత్రాలు లేని వారికి ఫైన్ వెయ్యడం జరిగింది. అలాగే 2వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడంబ స్వాధీన పరుచుకొని ఒకరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ ఇస్లావత్ నరేష్ తెలిపారు.



## చెక్పోస్ట్ వద్ద తనిఖీ

**తలమడుగు జూలై 31 సూర్య మేజర్ న్యూస్:**

అక్రమంగా రాష్ట్రంలోకి ఏ వాహనం చొర పడకుండా చూస్తామని రూరల్



సీఐ ఫణిందర్ అన్నారు. తలమడుగు మండలంలోని అంతర్రాష్ట్ర రహదారి అటు మహారాష్ట్ర ఇటు తెలంగాణ చివరి గ్రామమైన లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ వద్ద గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాకాబంది నిర్వహించడం జరిగింది. మహారాష్ట్ర నుంచి తెలంగాణ రాష్ట్రానికి వచ్చే ప్రతి వాహనాన్ని చెక్ చేసి పంపడం పంపించడం జరిగిందని అన్నారు. మద్యం, కల్ప, గోవుల అక్రమ రవాణా ఏ ఇతర అక్రమంగా రాష్ట్రంలోకి రావడానికి ప్రధాన చెక్పోస్ట్ కాబట్టి ఖచ్చితంగా ఇక్కడ ప్రతి వాహనాన్ని చెక్ చేసి పంపడం జరుగుతుందని పోలీస్ శాఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాధిక ఆర్ఎస్ఐ విజయ్ స్పెషల్ పార్టీ పోలీసులు ఉన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ సన్నాహక సమావేశం

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్ :**

హట్టి గ్రామంలో రాజ్ గోండ్ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సన్నహక సమావేశాన్ని నిర్వహించారు. ఆదివాసుల దినోత్సవం గురించి చర్చించి ఆదివాసులు నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ రూట్ మ్యాప్ కుంరం భీమ్ జోడేగాట్ లోని కొమరం భీం విగ్రహం వద్ద పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం కేరమేరి మండల కేంద్రం కుంరం భీమ్ ఆదివాసీ భవన్ యందు సభ, పండుగ వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్ణయం తీసుకున్నారు.

## తుడుం దెబ్బ మండల కమిటీ ఎన్నిక

రాజగోండ్ సేవామితి మండల అధ్యక్షులు గా ఎన్నిక అయిన పెందోర్ మోతిరం నియామక పత్రాన్ని అందచేసిన రాజ్ గోండ్ సేవాసమితి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులుపార్చాకి కేసోరావు, రాష్ట్ర నాయకులు, పెందోర్ ప్రభాకర్, మాడవి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా మేడి కుర్సెంగా మోతిరం, రాజ్ గోండ్ సేవాసమితి మండల అధ్యక్షులు పెందోర్ మోతిరం, రాయి సెంటర్ సర్మేడిలు, ఆత్రం బొజ్జిరావు, రాయి సిడం జంగు, ఆదివాసీ సీనియర్ నాయకులు ఆత్రం లక్షిమాన్ మాజీ జడ్పీటీసీ, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్, ఏ ఎస్ యు జిల్లా అధ్యక్షులు మాడవి భరత్ భూషణ్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో మోసం ఆర్మీ ఉద్యోగికి 10 ఏళ్ల జైలు

**కాగజ్నగర్ టౌన్ జూలై 31 సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈస్‌గాం మండలానికి చెందిన ఆర్మీ ఉద్యోగి మోహనంద్ సర్కార్ (26) ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని



నమ్మించి యువతిని శారీరకంగా మోసగించిన కేసులో జిల్లా సెషన్స్ కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధించింది. 2019 జూలైలో జరిగిన ఈ ఘటనపై బాధితురాలు ఈస్‌గాం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పలువురు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు దర్యాప్తు చేసి కోర్టులో సాక్ష్యాలు సమర్పించారు. నేరం రుజువవడంతో జడ్జి ఎంవీ రమేష్ ఈ తీర్పు ఇచ్చారు. కేసులో న్యాయం సాధించేందుకు కృషి చేసిన కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, సీఐ కుమారస్వామి, ఎస్ఐ కళ్యాణ్ తదితరులను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అభినందించారు.

## పారిశుధ్య పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ

**లక్షెట్టిపేట, జూలై 31, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని జెండా వెంకటాపూర్, తిమ్మాపూర్ లలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఎంపీడీఓ కె. సరోజ తనిఖీ చేశారు. డ్రైనేజీ లలో నీరు నిలువ లేకుండ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. జెండా వెంకటాపూర్ హై స్కూల్ లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కిచెన్ షెడ్ ను, వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ అమలు పరుచాలని అన్నారు. తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ఇచ్చే ఫీడింగ్ గురించి ఆరా తీశారు. ఆమె వెంట పంచాయతీ సెక్రెటరీస్ హరికృష్ణ, దుర్గాదేవి ఉన్నారు.

## 17వ వార్డు సిసిరోడ్ పనులకు భూమిపూజ
## -పట్టణ కాంగ్రెస్ నాయకులు

**రామకృష్ణాపూర్, జులై 31, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ 17వ వార్డు స్థానిక విద్య నగర్ లో దేవేందర్ కిరాణా షాపు నుంచి నాగేశ్వర్ ఇంటివరకు 4. 75 లక్షల డిఎంఎఫ్టి నిధులతో నిర్మించానున్న 92 మీటర్ల సీసీ రోడ్డు పనులకు గురువారం భూమి పూజ చేసి




పనులు ప్రారంభించిన పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ సభ్యులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి. ఈ సందర్భంగా పిన్నింటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ 17వ వార్డు అభివృద్ధి కోసం 25 లక్షల నిధులతో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను చేయిస్తున్నామని, బడ్జెట్ లేని కారణంగా పనులు ఆలస్యం అవుతున్నయని, ఇకపై అలా జరగకుండా చెన్నూరు ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రాంతీయ అభివృద్ధి కోసం 15 కోట్ల తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేయించడం జరిగిందని, వచ్చే నెలనుంచి పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 వ వార్డు కాంగ్రెస్ నాయకులు మొకనాపల్లి రామకృష్ణ, బొనగిరి రవీందర్, జోగుల వెంకటేష్, జెంగి కిష్టయ్య, గుడెపు రాజయ్య, బైరీ రాజయ్య.భూక్యా సాగర్. కర్ణకార్,పుల్లూరి కళ్యాణ్, పలిగిరి కనకరాజు, బత్తుల వేణు, మల్లేష్, గోపు రాజం, బొడ్డుల ప్రేమ్ సాగర్, కట్ల రమేష్,సరేష్ మరియు మహిళా నాయకురాళ్లు దాసరి విజయ, పుష్ప,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
## ఫిర్యాదులు సలహాల పెట్టే ఏర్పాటు

**ఖానాపూర్ జూలై 31 సూర్య మేజర్ న్యూస్**

మస్కాపూర్ పిఎంశ్రీ ఉన్నత పాఠశాలలో గురువారం వినూత్నంగా పిర్యాదులు, సలహాల పెట్టెను ఏర్పాటు చేసారు. ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు పదవ తరగతి విద్యార్థులచే దీన్ని ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన ఏ సమస్యనైనా తల్లిదండ్రులు, విద్యార్థులు తమ లేఖ ద్వారా తెలుపాలన్నారు. నిర్మాణాత్మకమైన సూచనలతో మరింత పారదర్శకతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, గడప దీప్తి, జోగ్దండ్ లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### రేషన్ షాపులలో అన్ని సరుకులు ఇవ్వాలి
### - అనిల్ జాదవ్

**గుడిహత్నూర్ జూలై 31మేజర్ సూర్య న్యూస్:-**

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ రేషన్ కార్డు పొందినవారు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సన్న బియ్యంలో అధిక పోషకాలు ఎక్కువగా ఉంటాయని వాటిని తినడం వల్ల మనిషి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.రేషన్ బియ్యం అమ్ముతూ పట్టుబడితే రేషన్ కార్డు రద్దు చేస్తామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేస్తామన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.ప్రతి ఒక్కరు తమ పిల్లలను పనులకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు.




ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కుటుంబంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అవసరమే అని అన్నారు.రేషన్ కార్డుల పంపిణీలో భేదాలు తెలుపకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలన్నారు.రేషన్ షాపులలో రాష్ట్ర ప్రభుత్వం నిత్యవసర సరుకులు ప్రజలకు సగం ధరకే ఇవ్వాలన్నారు.గుడిహత్నూర్ మండలంలో అధికంగా కూరగాయలు పండిస్తారు కావున మండలంలో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిస్తానని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా మండల ప్రజలు జాగ్రత్త వ వి ా ం చా ల న్నా ర ు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య.జాయింట్ కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డీవో స్రవంతి, ఎమ్మార్వో కవిత రెడ్డి, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్ర కోటేష్, పిఎస్సిఎస్ చైర్మన్ సంజు ముండే, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్, నాయకులు తిరుమల గౌడ్, ఆడే శీలా, రమేష్ జాదవ్, రవి నాయక్,ససానే మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ రెడ్డి కి ఘనంగా పదవీ విరమణ సన్మానం

**శ్రీరాంపూర్, జూలై 31, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా లో ఇంజనీర్ గా పనిచేసి గురువారం పదవి విరమణ పొందుతున్న బి చంద్రశేఖర్ రెడ్డిని ఇంచార్జి జనరల్ మేనేజర్ కె రాజేందర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, 37 సంవత్సరాల 7 నెలల సుదీర్ఘ సర్వీస్ చేసిన బి చంద్రశేఖర్



రెడ్డి అభినందనీయులని, సింగరేణి సంస్థ అభివృద్ధిలో వారు చేసిన కృషి కొనియాడదగినదని వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పనిచేయాలని అలాగే వారి యొక్క శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ బీభత్స, డీజీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, డీజీఎం ఐఇడి రాజన్న, డీజీఎం ఫారెస్ట్ హరి నారాయణ, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, సర్వే అధికారి నర్సింగరావు, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, సీనియర్ పిఓ కాంతారావు, సివిల్ ఇంజనీర్ భరత్ భూషణ్, ఏఐటియుసి కేంద్ర నాయకులు ముస్కే సమ్మయ్య, పిట్ కార్యదర్శి బి సందీప్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనకి చేసిన ఎంపిడిఓ ప్రసాద్

**కౌటాల 31 జులై సూర్య మేజర్ న్యూస్**

మండలములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముత్యంపేట గురువారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించి పదవ తరగతి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం పరిశీలించి విద్యార్థులు సృజానాత్మకత



పెంపొందించుకునే విధంగా విద్యాభ్యాసం చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. మండల విద్యాశాఖాధికారి హన్మంతు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఉన్నారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు రివ్యూ మీటింగ్ నిర్వహించి వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు లిస్టు తయారు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు.



## ఘనంగా ఉపాధ్యాయుని పదవి విరమణ కార్యక్రమం

**నిర్మల్,జూలై 31,సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు గోనేకర్ శంకర్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చైర్మన్ డాక్టర్ సాప పండరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాంకిడి మండలం, చిచ్చుపల్లి గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ,ఈ రోజు పదవి విరమణ పొందడం ఎంతో విచారకరమని, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే, సామాజిక సేవలో ముందున్న వ్యక్తి అని,పేద,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏనలేని కృషి చేసిన వారిని,ఎంతో కష్టపడి




1986 సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో చేరి మీ సుదీర్ఘ ప్రయాణంలో ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు చేర్చిన మహానీయుడని, పేద పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు తన సొంత డబ్బులతో అందించిన మహనీయుని, ఆధ్యాత్మిక మందిరాలకు వారి వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం,ఇలా వారి సేవలను మాటల రూపంలో వర్ణించలేమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు"మత్తు పదార్థాలకు యువత జీవితం చిత్తు"అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శివచరణ్ మాట్లాడుతూ ఏస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి. రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ సాప పండరి మా మండలంకు రావడం,యువతకు వ్యసనాలపై అవగాహన కల్పించడం, బహుమతులు అందించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాంకిడి ప్రధానోపాధ్యాయులు నటరాజ్, చిచ్చుపల్లి ఏం.పి.పి.ఏస్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్,విశ్రాంత ఉపాధ్యాయులు గోరేకర్ జయరాం,ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణి లో కేంద్రానిదే పెద్ద వాటా
## -ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**భైంసా టౌన్,జూలై 31,సూర్య మేజర్ న్యూస్**


ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం పంపిణిలో కేంద్ర ప్రభుత్వానిదే పెద్ద వాటా అని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.బుధవారం భైంసా పట్టణంలోని సురలోక్ గార్డెన్ లో లబ్ధిదారులకు కొత్త రేషన్ పంపిణి చేసిన సందర్భంగా మాట్లాడారు.రేషన్ బియ్యం కోసం కిలోకు 40 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు.గత పాలకులు 10సంవత్సరాల పాటు రేషన్ కార్డు లు ఇవ్వక పోవడంతో పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించడం మంచి పరిణామం అన్నారు.నా హయాంలో నియోజకవర్గం లో 17 వేల కుటుంబాలకు రేషన్ కార్డులు అందించడం సంతోషంగా ఉందన్నారు.కార్డుల పంపిణి ప్రక్రియ నిరంతరాయంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎం. పి. డి. వో. సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు,రేషన్ డీలర్ శ్యామ్ రావు పటేల్, బీజేపీ నాయకులు గంగాప్రసాద్, బి.రాజేశ్వర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) పి. చంద్రయ్య**

**మంచిర్యాల,జూలై 31, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల పరిధిలో నడపబడుతున్న వసతి గృహాలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వివిధ వెనుకబడిన తరగతుల వసతి గృహాల సంక్షేమ అధికారులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పురుషోత్తంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంక్షేమ గృహంలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించడం, ప్రతి రోజు తప్పకుండా భోజనం పట్టికలో చూపిన విధంగా ఏ రోజు పెట్టవలసిన ఆహార పదార్థాలను ఆ రోజు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. వేడిగా వండిన పదార్థాలను మాత్రమే వడ్డించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని తెలిపారు. వసతి గృహ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని , అవకాశం ఉన్న చోట జామ, నిమ్మ, మునగ, పనస, కరివేప చెట్లను పెంచాలన్నారు. సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి పిల్లలు యొక్క ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. అలాగే సంక్షేమాధికారులు శిక్షణ పొందిన వారు విద్యార్థుల చదువుల పట్ల శ్రద్ద వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్వాలిటీ కో ఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, ఎ.డి.హెచ్.ఎం.ఓ. ప్రసాద్ , మెడికల్ ఆఫీసర్ శివ ప్రతాప్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తిరుమల, సహాయ అభివృద్ధి అధికారి భాగ్యవతి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు,వారి సిబ్బంది పాల్గొన్నారు. బండ శంకరీ,సుమన్, కొండు జనార్ధన్లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలు, స్టోర్, ఇంజక్షన్ రూమ్, మందుల గదులను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులను, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాలింతలు, గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసదుపాయాలు అందుబాటులో ఉండేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వీడీసీ సభ్యులపై కేసు నమోదు చేస్తాం

**తలమడుగు జూలై 31 సూర్య మేజర్ న్యూస్:** అక్రమంగా బెల్ట్ షాపులు మరియు తెల్ల గళ్ళు బట్టీలు పెట్టించిన వాళ్లపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ ఫణిందర్ అన్నారు. తలమడుగు మండలంలోని చాలా గ్రామాలలో గ్రామ అభివృద్ధి కమిటీ పేరుపై ప్రభుత్వానికి విరుద్దంగా అక్రమంగా గ్రామానికి పెద్ద మనుషుల్లా వ్యవహరిస్తూ తప్పుడు పనులు ఏవైతే ఉన్నాయో గ్రామాలలో బెల్ట్ షాపులు మరియు తెల్ల గళ్ళు బట్టి పెట్టిస్తున్నారని సమాచారం మేరకు తలమడుగు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం ఎవరైతే ఉన్నారో వారికి హెచ్చరిస్తున్నామని ఇలాంటి అక్రమంగా గ్రామ అభివృద్ధి కమిటీ పేరుపై డబ్బులు వసూలు చేసినట్లయితే వాటితో అక్రమంగా మద్యం అమ్మకాలు చేయించినట్లయితే ముందుగా ఈ కమిటీ సభ్యులపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం అని ఇలాంటి చెడు పనులు చేసి ప్రజలను మోసం చేయొద్దని ఇకముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేసిన వాళ్లపై చట్టరీత్యా కఠినమైన శిక్షలు విధించే అవకాశం ఉందని ఇకనైనా మానుకోవాలని పోలీస్ శాఖ పత్రికా ప్రకటన విడుదల చేసింది.



**మహిళా సంఘాల ద్వారా**

# హస్తకళలకు ప్రోత్సాహకం

**- జాతీయ స్థాయిలో పెంబి మండల ఆస్పిరేషన్ బ్లాక్ కు నాల్గవ స్థానం రావడం గర్వకారణం - ఆకాంక్ష హాత్ కార్యక్రమ ప్రారంభ వేడుకల్లో**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** మహిళల ఆలోచనలు వెలుగులోకి తెచ్చేందుకు మహిళా సంఘాలు తోడ్పాటునిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆకాంక్ష హాత్ కార్యక్రమాన్ని కలెక్టర్ ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనలను ఎమ్మెల్యేతో కలిసి వీక్షించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో పెంబి మండలంలో చేపట్టిన కార్యక్రమాలకు గాను దేశవ్యాప్తంగా 500 మండలాలకు గాను పెంబి మండలానికి 4 వ ర్యాంకు వచ్చిందని అన్నారు. పెంబి మండలాన్ని ఉత్తమ మండలంగా తీర్చేలా కృషిచేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే పలువురు జిల్లా ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రస్థాయిలో జరగబోవు కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని అందుకోనున్నట్లు తెలిపారు. పెంబి మండలాన్ని ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ మండలం గా మార్చామని అన్నారు. మూడు నెలల పాటు జరిగిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం వల్ల సాధ్యమయింది అన్నారు. పెంబి మండలానికి విద్య, వైద్యం, వ్యవసాయం, పోషణ, సాంఘీక అభివృద్ధి అంశాల్లో మెరుగైన వృద్ధి సాధించామని తెలిపారు. గర్భిణీ స్త్రీ ల నమోదు, డయాబెటిస్ స్క్రీనింగ్, సప్లిమెంటరీ న్యూట్రీషియన్ లలో వందశాతం, పరిపూర్ణత సాధించడంతో పాటుగా భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం, మహిళా సంఘాల రుణాల విషయంలో 94 శాతం పరిపూర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. నీతి అయోగ్ ఆకాంక్ష హాత్ కార్యక్రమం నేటి నుంచి ఆగస్టు 4 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు రోజులపాటు మహిళా సంఘాల హస్తకళలు ప్రదర్శనలతో పాటు, అమ్మకాలు ఉంటాయని చెప్పారు.ఆ తర్వాత ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, నీతి అయోగ్ పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ నకు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. పెంబి మండలం ఉత్తమ స్థానంలో నిలిచేందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారు, పెంబి మండల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు అంకితభావంతో పనిచేయడంతోనే ఉత్తమ ర్యాంకు సాధ్యమైందని అన్నారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సొంత కాళ్లపై నిలబడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలను ప్రదర్శించారు.పెంబి మండల అధికారులు, అంగన్వాడీలు, ఏఎన్ఎం, ఆశాలు, ఇతర ఫ్రంట్ లైన్ ఉద్యోగులను కలెక్టర్ ఎమ్మెల్యేలు శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమ ప్రారంభానికి ముందు అంబేద్కర్ కలెక్టర్, అదన కలెక్టర్, ఎమ్మెల్యే తో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, పెంబి మండల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, మహిళా స్వయం సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





**అడవి పంది దాడిలో**

# మహిళ మృతి

**చింతలమనేపల్లి,జూలై 31, సూర్య మేజర్ న్యూస్** మండలంలోని బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన ఓ మహిళ అడవి పంది దాడిలో మృతి చెందింది. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన దుబ్బుల లక్ష్మీ (55) అనే మహిళ శనివారం పొలం పనులకు వెళ్లింది. సాయంత్రం ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో అకస్మాత్తుగా అడవి పంది దాడి చేసింది.ఆ దాడిలో తీవ్ర గాయాలు కావడంతో ఆమెను కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.పరిస్థితి విషమంగా ఉండటంతో బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ విషయమై కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.

# చించోలి.బి శివారులో జిల్లా కోర్టు భవనానికి భూమి కేటాయింపు

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అధికారులు కేటాయించారు. సారంగాపూర్ మండలంలోని చించోలి.బి గ్రామ శివారులో 6.32 ఎకరాల భూమిని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించారు.గురువారం ఈ స్థలాన్ని రెవెన్యూ, న్యాయ శాఖాధికారులు కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో డిఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక, ఆర్డీఓ రత్నాకల్యాణి, తహసిల్దార్ శ్రీదేవి, ఇతర న్యాయ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.



**పదవీ విరమణ పొందిన**

# గంగాధర్‌కు ఘన సన్మానం

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని వ్యవసాయ శాఖలో గత 32 సంవత్సరాలుగా కార్యాలయ సహాయకుడిగా సమర్ధవంతంగా సేవలందించిన గంగాధర్ నేడు (గురువారం) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు.




సూర్య
www.suryaa.com
శుక్రవారం 01 ఆగష్టు 2025

## నూతన వధూవరులను దీవించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జులై 31 సూర్య మేజర్ న్యూస్**

మండలానికి చెందిన విజయ రెడ్డి కుమార్తె పెళ్లికి అదిలాబాద్ పట్టణంలోని తానిషా గార్డెన్ లో ఘనంగా జరిగినది. ఈ యొక్క వివాహానికి ఎమ్మెల్యే అనిల్



జాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించారు. వీరి వెంట మండల నాయకులు తదితరులు ఈ పెళ్లి వేడుకలు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాలో 62% బొగ్గు ఉత్పత్తి

### -జిఎం దేవేందర్

**మందమర్రి, జులై 31, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని భూగర్భ, ఉపరితల గనుల్లో జులై మాసానికి గాను నిర్దేశించిన లక్ష్యంలో 62 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి నట్లు ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. జియం కార్యాలయంలోని



కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేకే 5 గనిలో 100 శాతం బొగ్గు సాధించారని బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన కార్మికులను, సూపర్ వైజర్లను అధికారు లను ఆయన అభినందించా రు. భూగర్భ గనుల్లో ఉద్యోగుల గైర్హాజరు మూలంగా బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని అన్నారు. కార్మికుల హాజరు శాతం పెంచడంతోపాటు గనుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అన్ని యూనియన్ నాయకులతో కలిసి చర్చించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకుల సహాయ సహకారాలతో భూగర్భ గనుల్లో 100 శాతం ఉత్పతి సాధించడానికి కృషి చేస్తున్నామని వివరించారు. ఉద్యోగుల గైర్హాజరు శాతాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ ఆసిఫ్, డివైపిఎం సందీప్, సీనియర్ పిఓ సత్యనారా యణ, సీనియర్ పిఓ శంకర్, మేనేజ్మెంట్ ట్రైని (ఐఈ) కే శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తిని సన్మానించిన న్యాయవాదుల సంఘం

**లక్షెట్టిపేట, జూలై 31, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గురువారం లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల రాష్ట్ర న్యాయమూర్తుల సంఘ కార్యనిర్వాహక కమిటీ సభ్యునిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని



సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. న్యాయమూర్తిని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోమిరెడ్డి సత్తన్న, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ శాలువలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్ పూలమాలతో సత్కరించి న్యాయమూర్తి కి మెమెంటో అందజేశారు. అంతకుముందు న్యాయమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర న్యాయమూర్తుల సంఘ కార్యనిర్వాహక కమిటీ సభ్యునిగా ఎన్నికైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. పదవికి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం న్యాయవాదులు చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఏ జీ పి సత్యం, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్ రావు , గోవింద్ రావు, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, గాండ్ల సత్యనారాయణ, నగురు రవీందర్, నలినికాంత్, పద్మ, సంతోష్ బనావత్, మేదరి పాల్సన్, సుమన్ చక్రవర్తి, తాజోద్దీన్, రెడ్డిమల్ల ప్రకాశం, సదాశివ, రుమాన్ షెఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన గంగాధర్‌కు ఘన సన్మానం

**నిర్మల్ జూలై 31, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని వ్యవసాయ శాఖలో గత 32 సంవత్సరాలుగా కార్యాలయ సహాయకుడిగా సమర్థవంతంగా సేవలందించిన గంగాధర్ నేడు (గురువారం) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొని ఆయన సేవలను ప్రశంసించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించిన జిల్లా వైద్య అధికారి

**లక్షెట్టిపేట, జూలై 31, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని వెంకట్రావుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ వైజర్లు సరైన రీతిలో పనిచేయడం లేదని ఆ గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్త పరిచిన విషయం తన వరకు వచ్చిందని, జిల్లాకలెక్టర్ ఆదేశాను సారము అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఉపకేంద్రములలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని, అదేవిధంగా జిల్లాలోని సూపర్ వైజర్లందరూ తమ పరిధిలోని గర్భవతులకు సంబంధించిన ఈటీడీ వివరములను వైద్యాధికారి రూములో టేబుల్ పైన ఉంచాలని ఆదేశించినారు. అదేవిధంగా ఇంటింటికి తిరిగి వైద్య సిబ్బంది వివరములను రాపిడ్ ఫీవర్ సర్వే ప్రోగ్రాం యొక్క యాక్షన్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని, ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరములు పెట్టడానికి యాక్షన్ ప్లాన్ చేయాలని సూచించారు. సూపర్ వైజర్లు తమ పరిధిలోని ఆరోగ్య ఆశా కార్యకర్తలతో సమానం చేసుకుంటూ రోజువారీగా వివరములను సేకరించాలని లేనియెడల చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. రెండు రోజుల లోపల అన్ని వివరములతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంచాలని సూపర్ వైజర్ల ను ఆదేశించారు. సూపర్ వైజర్లు తమ పరిధిలోని



ఆరోగ్య ఉపకేంద్రములు సందర్శించి గ్రామాలలో ఆశ ఆరోగ్య కార్యకర్తలు తిరుగుతున్న వివరములను తెలియజేయాలని మరియు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. ఉపకేంద్రములలో కూడా సమయపాలన పాటిస్తూ రోగులకు వైద్య సేవల ద్వారా పరీక్షలు అందుబాటులో ఉంచాలని సూచించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్స్ కు రోజువారిగా రక్త నమూనాలు పంపించాలని మరియు సూపర్వైజర్ల ఎఫ్ టి ఏ కార్యక్రమాన్ని తీసుకోవాలని ఆదేశించినారు. రోజు 9 గంటలకు ఉపకేంద్ర సిబ్బందితో గూగుల్ మీట్ తీసుకోవాలని దీని ద్వారా ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో జరుగుచున్న వైద్య సేవలు తెలుసుకొనడం జరుగుతుందన్నారు. సూపర్వైజర్లపై పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినారు మార్పు చేసుకోవాలని పనిపై దృష్టి పెట్టాలని అన్ని వివరములను వైద్యాధికారికి తెలియజేయాలని వైద్యాధికారి చెప్పిన విధంగా వివరములను అందించాలని ఆదేశించినారు. సుమలత స్టాఫ్ నర్స్ కు రోజు వారిగా తెలంగాణ డయాగ్నొస్టిక్ పంపించే వివరములను అందజేయాలని ఐరిస్క్ గర్భవతుల వివరాలు దగ్గర ఉంచుకొని వివరములు సేకరించాలని ఆదేశించినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుభ్రం లేనందున గ్రామ పంచాయతీ వారి సహకారంతో శుభ్రం చేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆశ్రమ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలో సందర్శించి అవగాహన కార్యక్రమాలు వైద్య శిబిరం లను ఏర్పాటు చేయాలని మరియు ప్రైవేట్ ఆస్పత్రులకు సంబంధించిన పోస్టర్లు గానీ పాంప్లెంట్లు గానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంచుకోరాదని ఆదేశించినారు. అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల నిలువలను ఫార్మసిని, ల్యాబ్ ను, ఓపి రూములను వార్డులను సందర్శించారు. ఈ సందర్శనలో వైద్యాధికారి డాక్టర్ సతీష్ , వైద్య సిబ్బంది సూపర్ వైజర్లు, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ ప్రభాకర్, స్వీపర్ పోలమ్మకు ఘనంగా సత్కారం

**రామకృష్ణాపూర్, జులై 31, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డివైసీఎంవో గా పనిచేసిన డాక్టర్ జక్కుల ప్రభాకర్ (61) అలాగే ఆసుపత్రిలో ఎస్ ఎన్ ఎస్ గా పనిచేసిన గూడెపు పోలమ్మ (61)అనే స్వీపర్ గురువారం ఉద్యోగ



విరమణ పొందారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ లోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో డాక్టర్ ప్రభాకర్ అలాగే గూడెపు పోలమ్మను సింగరేణి యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్మాన సభ కార్యక్రమంలో ముందుగా డివై సీఎంఓ డాక్టర్ ప్రభాకర్ ఉద్యోగరీత్యా ఆయన సర్వీస్ లో 30 సంవత్సరాల 8 నెలలు పూర్తి చేసినట్లు దాంతో ఉద్యోగ విరమణ పొందినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. అలాగే గూడెపు పోలమ్మ కూడా 34 సంవత్సరాల 11 నెలలు ఉద్యోగంలో సర్వీస్ పూర్తి చేసి రిటైర్డ్ అయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డివై సీఎం ఓ డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ పొందిన డాక్టర్ ప్రభాకర్ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని దేవుడు చల్లంగా చూడాలని కోరారు. డాక్టర్ ప్రభాకర్ డ్యూటీ టైం లో ఎప్పుడు కూడా నవ్వుతూ ప్రశాంతంగా ఓపికతో పేషెంట్లను పలకరిస్తూ ఆయన యొక్క ఉద్యోగం సర్వీసును పూర్తి చేసినట్లు వివరించారు. అలాగే గూడెపు పోలమ్మ కూడా ఉద్యోగంలో అందరితో కలిసి మెలిసి ఉండడమే కాకుండా మంచిగా ఉద్యోగ ధర్మం పూర్తి చేసినట్లు దేవుడు వాళ్ల కుటుంబాలను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలోని డాక్టర్లు,అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు డాక్టర్ జక్కుల ప్రభాకర్ దంపతులను అలాగే గూడెపు పూలమ్మ ఎస్ఎన్ ఎస్ దంపతులను కూడా శాలువాలు కప్పి జ్ఞాపకాలు అందజేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి డివైసీఎంవో డాక్టర్ ప్రసన్నకుమార్,డాక్టర్ శ్రీకాంత్,సంక్షేమ అధికారి ఎండి మాదార్ సాహెబ్,ఆసుపత్రి



సూపరింటెండెంట్ కృష్ణమూర్తి,మ్యాట్రిన్ విజయలక్ష్మి,ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ నాగేంద్ర బట్టు, ఆసుపత్రిలోని అన్ని విభాగాలకు చెందిన డాక్టర్లు, వార్డు బాయ్‌లు, నర్సులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సేన బజార్ హత్నూర్ నూతన మండల కమిటీ ఎన్నిక

**నేరడిగొండ జూలై 31 సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి సేన బజార్ హత్నూర్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గురువారం అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయసీడమ్ జంగు పటేల్ అధ్యక్షతన ఆదివాసి సేన నాయకులతో మడగూడ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ఆదివాసి బజార్ హ త్నూర్ మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివాసి



సేన బజార్ హత్నూర్ మండల కమిటీ అధ్యక్షులుగా రాత్రం శ్రీకాంత్ ( ధరంపూరి) మండల ఉపాధ్యక్షులుగా ఆత్రం రవి , మండల ప్రధాన కార్యదర్శిగా గేడం సోనేరావు, సంయుక్త కార్యదర్శిగా ఉయిక నాందేవ్, కోశాధికారిగా ఆత్రం నాగారావ్, మండల కమిటీ అధ్యక్షులుగా మడావి నగేష్, కనక శంకర్, ఆత్రం తెలంగ్ రావు, మడవి శంకర్,కనక లక్ష్మణ్ , కోరెంగరాజు, ఆత్రం మనోజ్ ఆత్రం ఓం ప్రకాష్, అర్క వామన్ రావు, ఆత్రం నవనీత్, 15 మంది తో ఆదివారం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కోవా దవ్ లత్ రావు మొకాశి, ఆదివాసి సేన అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసీడం జంగు పటేల్, ఆదివాసి సేన జిల్లా ఉపాధ్యక్షులు ఊయిక శ్యామ్ రావు, మండాడి లక్ష్మణ్, ఆడెం పొల్లన్న, కొట్నాక గణేష్, దుర్వ కోసే రావు తదితరులు ఈ నూతన కమిటీ ఎన్నుకున్న వారిలో ఉన్నారు.